Cell: 93953 85229 86887 83383
Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
hmda GHMC RERA
GSTIN : 36AALCT0108J1ZD
CIN :U68200TS2024PTC185715
TC TAGARAM CONSTRUCTIONS DREAM TO REALITY
TAGARAM
CONSTRUCTIONS PRIVATE LIMITED

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 168 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శనివారం 23 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## దేశంలో అందరి దృష్టి ఇటువైపే..

### మహారాష్ట్ర, ఝూరండ్ ఎన్నికల

## ఓట్ల లెక్కింపు నేడే!




**శాసనసభ / హైదరాబాద్ :** ఈ నెల 20తో మహారాష్ట్ర, ఝూరండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఝూరండ్ కు రెండు విడతల్లో పోలింగ్ జరగ్గా, మహారాష్ట్రలో ఒక్క విడతలోనే పోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో, (నవంబరు 23) ఈ రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. దాంతో, దేశవ్యాప్తంగా అందరి దృష్టి ఈ రెండు రాష్ట్రాలపైనే ఉంది. ప్రధాన పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఎవరికి వారే విజయం తమదే అని ధీమాగా ఉన్నాయి.కాగా, మహారాష్ట్ర, ఝూరండ్ రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. మిగతా »»3లో

- మహారాష్ట్ర, ఝూరండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నెల 20తో ముగిసిన పోలింగ్
- నేడు (నవంబరు 23)న ఓట్ల లెక్కింపు
- విజయంపై ఎవరికి వారే ధీమాగా ఉన్న బీజేపీ, కాంగ్రెస్ కూటముల నేతలు

## తెలంగాణలో రూ.5,260 కోట్ల పెట్టుబడులు..

### ప్రభుత్వంతో ఫార్మా కంపెనీల ఎంవోయూ



**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రంలో రూ.5,260 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆరు ప్రముఖ ఫార్మా కంపెనీలు ముందుకొచ్చాయి. ఎంఎస్ఎన్ లేబొరేటరీ, లారస్, గ్లాండ్‌ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, అరబిందో, హెటిరో ల్యాబ్స్ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాయి.సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో ఆయా కంపెనీల ప్రతినిధులు చర్చించారు. ఫార్మాసిటీలో ఆరు కంపెనీలకు అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. మిగతా »»3లో

## కులగణనలో వివరాలు నమోదు చేయించుకున్న కవిత



- కులగణనపై డెడికేటెడ్ కమిషన్‌ను నివేదిక సమర్పించనున్న తెలంగాణ జాగృతి
- రౌండ్ టేబుల్ సమావేశాల్లోని అభిప్రాయాలను క్రోడీకరించి సమర్పించనున్న కవిత
- రాజకీయ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలన్న కవిత మిగతా »»3లో

## ప్రీ లాంచింగ్ పేరుతో భారీ మోసం

### - 600 మంది నుంచి రూ.150 కోట్లు వసూలు !




వివరాలు »»3లో

## రాహుల్ గాంధీ, ఖర్గేకు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు



- 'మహా' ఎన్నికలకు ముందు డబ్బులు పంచినట్లు బీజేపీ నేతలపై ఆరోపణ
- వీడియోను షేర్ చేసిన కాంగ్రెస్ పార్టీ
- అసత్య ప్రచారం చేస్తున్నారని బీజేపీ నేత నోటీసులు
- 24 గంటల్లో క్షమాపణ చెప్పాలని డిమాండ్ మిగతా »»3లో

## నాడు ప్రజాపాలన దరఖాస్తులు.. నేడు కుటుంబ సర్వేపత్రాలు రోడ్డెక్కాయి

మిగతా »»3లో



## భారత్ ఆగ్రహంతో దిగొచ్చిన కెనడా..

### దినపత్రిక కథనాలు ఊహాజనితమని కొట్టిపడేసిన ట్రూడో ప్రభుత్వం

**ఢిల్లీ / శాసనసభ :** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు సహా మరే నేర చర్యల్లోనూ భారత ప్రధాని మోదీ సహా ఆ దేశ అత్యున్నతాధికారులకు సంబంధం ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లేవని కెనడా ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగతా »»3లో



## అనుమతుల్లేకుండా కట్టిన ఇళ్లు పేదవారివైనా కూల్చక తప్పదు

### హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు




3

## అదానీని తక్షణమే అరెస్టు చేయాలి:

### పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్




వివరాలు »»3లో

## సీఎం రేవంత్ రెడ్డి,ఇంట్లో 4 గంటలపాటు అదానీ!:

### రాహుల్‌కు కేటీఆర్ సూటి ప్రశ్న

మిగతా »»3లో



# యాచారం సీఐ నరసింహారావుకు శాలువతో సన్మానం

### కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్




**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 22) :** యాచారం పోలీస్ స్టేషన్ లో సీఐ నరసింహారావుకు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. యాచారం మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. యువత తాగుడుకు, గంజాయి కి బానిసలుగా అవుతున్నారని సిఐతో సమీక్షించారు. యువతను చెడు వ్యసనాలనుండి కాపాడాలని కోరారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

### - మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్.



**చండూర్ నవంబర్ 22 (శాసనసభ న్యూస్) :** నల్గొండ ఎన్జీ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్ అన్నారు,ఇటీవల కాలంలో ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన అనుకూల తీర్పుకు అనుగుణంగా నల్లగొండ మాదిగ ఎమ్మెల్యేలు వేముల విరేశం, మందుల సామ్యూల్ మహా బహిరంగ సభ నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సభకు మాదిగ మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు మాజీ చైర్మన్లు ప్రజా సంఘాలు కుల సంఘాలు అందరూ పాల్గొంటున్నారని తెలిపారు,మాదిగలు,మాదిగ ఉపకులాలు ఈ బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకు ఉద్యమాన్ని ఆపొద్దని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**చండూర్ నవంబర్ 22 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండలం, కొరటికల్ గ్రామానికి చెందిన రాజు రాధిక వైఫ్ ఆఫ్ రమేష్ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.60000/-చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి, మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్, గోపగోని పాపయ్య, జమ్ముల రాందాస్ పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు కి చిరు సన్మానం





**చండూర్ నవంబర్ 22 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండలం లో గొల్ల కురుమ యాదవ్ సమ్మేళనం కార్యక్రమం వచ్చిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు కి బిజెపి మునుగోడు మండల పార్టీ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసిన మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, మాదగోని నరేందర్ గౌడ్, పెన్నింటి నరేందర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, బిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నేలకంటి రమేష్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి, కొండ మల్లేష్, పోలే వెంకటేశ్వర్లు, మునుగాల శ్రీనివాస్ చారి, దాం విష్ణు, దేశిడి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు మస్కు వెంకటయ్య అనారోగ్యంతో మృతి

### అంత్యక్రియలకు 10 వేలు ఆర్థిక సాయం అందజేత

### తుది శ్వాస వరకు కమ్యూనిస్టులోనే





**యాచారం శాసనసభ న్యూస్ (నవంబర్ 22) :** మండల పరిధిలో చింతపట్ల గ్రామానికి చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీనియర్ నాయకుడు మస్కు వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం సిపిఎం పార్టీ నేతలు మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పెరుమండ్ల అంజయ్య, పెండ్యాల బ్రహ్మయ్య, పీరాటి వెంకటయ్య, ఆలంపల్లి జంగయ్య, పిఏసిఎస్ మాజీ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నకుమల్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి జోగు సత్యం ఆయన ప్రార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చింతపట్ల సిపిఎం గ్రామ కమిటీ అంత్యక్రియలకు 10, వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని కమ్యూనిస్టులు భరోసా ఇచ్చారు. ఆయన పాషా, నరహరి నాయకత్వంలో కూలీల కోసం,పేద ప్రజలకు అండగా ఉండి ప్రజా ఉద్యమాలలో అనేక పోరాటంలో పాల్గొన్న వ్యక్తి అని నాయకులు గుర్తు చేశారు.ఆయన లేని లోటు సిపిఎం పార్టీకి తీరనిలోటని గుర్తుచేశారు.వెంకటయ్యకు ఇద్దరు కుమారులు,భార్య ఉన్నారు,ఇద్దరు ఉద్యోగాలలో అభివృద్ధిలో కొనసాగుతున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి సిహెచ్ సత్యం, అచ్చున్న నరసింహ,అచ్చున్న రమేష్,కొండ్రు శ్రీను,కొండ్రు భాస్కర్,కొండ్రు విష్ణు,సిఐటియు నాయకులు మచ్చ జంగయ్య,మస్కు గణేష్, కందుకూర్ కుమార్, జోగు కృష్ణ,గిరి ప్రభాకర్,పొడుగు శ్రీను,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గండు మహేష్, కందుకూరి దానయ్య, బండి కంటి శ్రీను, మస్కు పృథ్వి, బి పార్టీ యువకులు మచ్చ అరుణ్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మస్కు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో వున్న నాలుగు నెలల జీతాలు ఇవ్వాలని కమీషనర్ కు వినతి పత్రం

### - చండూర్ మున్సిపాలిటీ సిబ్బంది

### చండూర్ మున్సిపాలిటీ సిబ్బంది నాలుగు నెలల జీతాలు 15 రోజులలో ఇవ్వకపోతే సమ్మెకు దిగుతామని చెప్పారు.





**చండూర్ నవంబర్ 22 (శాసనసభ న్యూస్) :** చండూర్ మున్సిపాలిటీ సిబ్బంది పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల జీతాలు , బట్టలు, సబ్బులు, చెప్పులు ఇవ్వాలని కమీషనర్ కు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ సిబ్బంది బి. నాగరాజు మాట్లాడుతూ గత నాలుగు నెలలు గా జీతాలు లేక బయట మిత్తిలకు తెచ్చుకోని జీవనం సాగిస్తున్నామని, మూడు నెలలకు ఒక నెల జీతం వేయడం వల్ల బయట మిత్తిలకు ఇవ్వడం సరిపోతుందని, ఇకనైనా మాకు ప్రతి నెల జీతం వచ్చే విధంగా ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మాకు బట్టలు , సబ్బులు, చెప్పులు ఇవ్వాలని కోరారు. ఇవ్వన్నీ 15 రోజులలో ఇవ్వకుంటే సమ్మె కు దిగుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది కె.సైదులు, బి.నాగరాజు, ఎ.ధనయ్య,బి.కృష్ణయ్య,ఇర్గి.యాద య్య ఇర్గి.కృష్ణ,ఎమ్.రమేష్,కల్లమ్మ,ముత్తమ్మ, ఎన్.అలువేలు, జంగమ్మ, రేణుక, రజిత, ఎ.ఎల్లమ్మ, రవమ్మ, ఐ.ఎల్లమ్మ, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ డ్రాప్ రోబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు 2024-2025





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 22 :** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం స్థానిక గురుకుల విద్యాపీఠ్ పాఠశాలలో 21వ తేదీన న తెలంగాణ రాష్ట్రస్థాయి థర్డ్- జూనియర్, సెకండ్ జూనియర్ డ్రాప్ రోబాల్ ఛాంపియన్ షిప్ పోటీలను స్థానిక ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, గురుకుల విద్యాపీఠ్ పాఠశాల కరెస్పాండంట్ శ్రీనివాస్ రావు, తెలంగాణ డ్రాప్ రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎండి రహమత్ చేతుల మీదుగా పోటీలను ప్రారంభించారు. ఈ పోటిలలో క్రీడాకారులకు ప్రత్యేకంగా ముఖ్య అతిదిగా విచ్చేసినటువంటి అతిథులు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే ఈ క్రీడా పోటీలకు తెలంగాణ రాష్ట్ర డ్రాప్ రోబాల్ అబ్సర్వ్ కమిటి కార్యదర్శి ఎండి అక్బర్ బాబా పాల్గొన్నారు. రాష్ట్రం లోని పలు జిల్లాల నుండి మొత్తం 100 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన వారు జనవరిలో జరిగే జాతీయ స్థాయి డ్రాప్ రోబాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటారని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎండి రహమత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాల నుండి వచ్చినటువంటి సెక్రెటరీలు అనూష, సురేందర్, నల్లగొండ జిల్లా నుండి చంద్ర శేఖర్, రాము, ఆంజనేయులు, లింగస్వామి, సుధాకర్, శ్రీను తదితరులు పాల్గొనారు.

# వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### - ఇబ్రహీంపట్నం ఏసీపి రాజు



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 22 :** ప్రజలు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు తెలుపారు. శుక్రవారం ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అంబేద్కర్ చౌరాస్తాలో హహన దారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏసీపి రాజు మాట్లడుతూ అతివేగం, అజాగ్రత్త, సెల్ ఫోన్లో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిద్రలేమితనంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు.మహిళలకు షిటీం అండగా ఉంటుంది: సిఐ సత్యనారాయణ మహిళలకు, బాలికలకు, విద్యార్థినిలకు అండగా షీ టీమ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, మహిళలు, బాలికలు, విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712662111 లేదా డయల్ 100 కు ఫిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు ఉంటాయని సిఐ సత్యనారాయణ అన్నారు.మహిళలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయట పడండి. ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల సిఐ జగదిశ్వర్, పార్మ సిటీ సిఐ కృష్ణా%శీ%రాజు,పోలీస్ కానిస్టేబుల్లు తదితరులు పాల్గొన్నారు.

# స్కూటీని ఢీకొట్టిన కారు వ్యక్తి దుర్మరణం




ఉడుతల అంజయ్య మృతదేహం.

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 22 :** స్కూటీని కారు అతివేగంతో ఢీకొట్టగా వ్యక్తి మరణించిన సంఘటన చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపైన వివరాల ప్రకారం 22 వతేది మధ్యాహ్నం 3-45 నిమిషాల ప్రాంతంలో, తిరుగండ్లపెల్లి గ్రామం, మర్రిగూడ మండలానికి చెందిన ఉడుతల అంజయ్య తండ్రి పెద్దయ్య, 68 హైదరాబాదు నుండి ఇంటికి తిరుగండ్లపల్లి గ్రామానికి తన ఎలక్ట్రిక్ స్కూటీ పైన వస్తుండగా మార్గమధ్యలో గొడుకొండ్ల గ్రామ శివారులోని రిజర్వాయర్ దగ్గర్లో నాగార్జునసాగర్ -హైదరాబాద్ హైవే పై, టి ఎస్ 05 ఎఫ్ హెచ్ 2731 నెంబర్ గల మారుతి సెలెరియో కార్ డ్రైవర్ తన కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి అంజయ్య నడుపుతున్న ఎలక్ట్రిక్ స్కూటర్ వెనుక వైపు నుండి బలంగా ఢీకొట్టడంతో అంజయ్య స్కూటర్ పై నుండి కారు పైన పడి అక్కడ నుంచి కింద పడి తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మరణించినాడు. ఉడతల అంజయ్య కుమారుడు ఉడతల రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చింతపల్లి ఎస్సై బి.యాదయ్య తెలిపారు.



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 22 :** ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన కాటమయ్య గుడిని సందర్శించి కాటమయ్య దేవుని ఆశీర్వాదం తీసుకున్న ఇబ్రాయింపట్నం శాషణ సభ్యులు తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోల్గొన్నారు.

# అని రెడ్డి సుజన్ రెడ్డి మృతి బాధాకరం




**ఇబ్రహీంపట్నం,శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 22 :** బిర్ఎస్ఆర్ ఏ పార్టీ నాయకురాలు కీ.శే. శ్రీమతి డా.అనిరెడ్డి శ్రీలక్ష్మి భర్త,అనిరెడ్డి రామరక్ష హాస్పిట ల్ డైరెక్టర్ డా.అనిరెడ్డి సుజన్ రెడ్డి ఆకస్మికంగా మరణించారు. కొంతకాలంగా అనారోగ్యంతో భాదపడుతున్న సుజన్ రెడ్డి,చికిత్సపొందుతూ ఆసుపత్రిలో రాత్రి 1.30 గంటల ప్రాంతంలో కన్నుమూశారు. సుజన్ రెడ్డి గారి అకాల మరణం పట్ల జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విచారం వ్యక్తం చేసారు. ఈ ప్రాంతంలో డాక్టర్ శ్రీలక్ష్మి సుజన్ రెడ్డి దంపతులు పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి కృషిచేశారని ఆయన గుర్తుచేశారు.కరోనా సమయంలో బాదితులకు వైద్యసేవలు అందిస్తూనే డా.శ్రీలక్ష్మి కరోనా భారినపడి మరణించారని , కొద్దికాలంలోనే డా.సుజన్ రెడ్డి కూడా మరణించడం భాదాకరమని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్న ఉదయం 10.00 గంటలకు వారి స్వగ్రామం లింగంపల్లిలో అంత్యక్రియలు నిర్వహించబడును. : సత్తు వెంకటరమణారెడ్డి , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ , రంగారెడ్డి జిల్లా.

శాసనసభ
తెలుగు దినపత్రిక
శనివారం 23 నవంబర్ - 2024

## సీఎం రేవంత్ రెడ్డి,ఇంట్లో 4 గంటలపాటు అదానీ!

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాలు అదానీతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.అదానీ బండారం మళ్లీ అంతర్జాతీయంగా బయటపడింది. ఆఫ్రికా సహా దేశంలో ఆయన వ్యవహారంపై ప్రకంపనలు మొదలయ్యాయని అన్నారు.అదానీపై కేసు పెట్టాలని, జేపీసీ వేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ ప్రధాని మోడీ పట్టించుకోలేదు. అదానీ కంపెనీలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు రెండుసార్లు బయటపడింది. అమెరికాలో ఓ కోర్టు అదానీ సంస్థ లంచాలు ఇచ్చినట్లు తీర్పు చెప్పింది. గతంలో హిండెన్ బర్గ్ అనే సంస్థ కూడా అవకతవకలు జరిగినట్లు చెప్పిందన్నారు కేటీఆర్.అదానీ అంశం కారణంగా భారతదేశ ప్రతిష్ట అంతర్జాతీయంగా మసకబారింది. అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి చాలా మంది మధ్యతరగతి మదుపర్లు నష్టపోయారు. అదానీ ఎన్నిసార్లు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ప్రయత్నించినా మేము ఆయనను రానివ్వలేదు. అదానీ మమ్మల్ని కలిసి వ్యాపారం చేస్తామని అడిగాడు. కానీ, మేము ఆయనకు మర్యాదపూర్వకంగా చాయ్ తాగించి పంపించేశాం. అదానీతో ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.కానీ, కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించింది. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే ఎర్రతివాచీలు కాంగ్రెస్ పరిచింది. కాంగ్రెస్‌కు మాకు ఉన్న తేడా అదే. అదానీ విషయంలో బడే భాయ్ ఆదేశించగానే...చోటే భాయ్ అదానీకి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికాడు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అదానీ సంస్థలతో రూ.12,400 కోట్లు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఘనంగా చెప్పారన్నారు కేటీఆర్.అంతేకగా, 5000 కోట్లు గ్రీన్ ఎనర్జీ, 5000 కోట్లు డేటా సెంటర్, సిమెంట్ పరిశ్రమ పెట్టుబడులు ఇలా మొత్తం రూ.12,400 కోట్ల పెట్టుబడులు చేసుకున్నామని చెప్పారు.

## అనుమతుల్లేకుండా కట్టిన ఇళ్లు పేదవారివైనా కూల్చక తప్పదు:

అనుమతులు లేకుండా కట్టిన ఇల్లు పెద్దవాళ్లవైనా... పేదవారివైనా కూల్చక తప్పదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాల విషయంలో మానవత్వంతో ఆలోచించాల్సి వస్తే సమాజమంతా బాధపడవలసి వస్తుందని, కాబట్టి కొన్నిసార్లు మనసును చంపుకొని పనిచేయాల్సి వస్తుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాల తొలగించడంతో పాటు చెరువుల్లో కొత్త నిర్మాణాలు లేకుండా అడ్డుకోవడమే హైడ్రా బాధ్యత అన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధికి సంబంధించి నీటి విస్తీర్ణం, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్, విలేజ్ మ్యాప్‌ను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు. అమీన్‌పూర్ చెరువు తూములు మూసేయడం వల్లనే లేఅవుట్‌లు మునిగినట్లు చెప్పారు. ఎఫ్‌టీఎల్ లెవల్‌ను పరిగణనలోకి తీసుకొని చెరువులను సర్వే చేయిస్తామన్నారు. తప్పుడు అనుమతులతో కట్టిన ఇళ్లను, అనుమతులను రద్దు చేసిన ఇళ్లను మాత్రమే కూల్చేస్తున్నట్లు చెప్పారు.కొంతమందిపై చర్యలు తీసుకోవడం వల్ల హైడ్రా చేస్తున్న పని అందరికీ తెలుస్తోందన్నారు. హైడ్రా కారణంగా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లపై చర్చ జరుగుతోందని, అందరికీ వీటి గురించి అవగాహన వచ్చిందన్నారు.

## దేశంలో అందరి దృష్టి ఇటువైపే...మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే!

మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉండగా... బీజేపీ–శివసేన (షిండే)–ఎన్సీపీ (అజిత్ పవార్) మహాయుతి కూటమి ఓవైపు... కాంగ్రెస్–శివసేన (ఉద్ధవ్ థాకరే)–ఎన్సీపీ (ఎస్ సీపీ)లతో కూడిన మహా వికాస్ అఘాడీ కూటమి మరోవైపు ఎన్నికల్లో హోరాహోరీ తలపడ్డాయి. నేడు ఈ పార్టీల అదృష్టం ఎలా ఉండనుందో వెల్లడి కానుంది.ఇక, ఝార్ఖండ్ లో రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. మొత్తం 81 స్థానాలు ఉండగా... ఈ నెల 13న జరిగిన తొలి విడతలో 43 స్థానాలకు, ఈ నెల 20న జరిగిన రెండో విడతలో 38 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇక్కడ కూడా నువ్వా నేనా అన్నట్టుగా అధికార జేఎంఎం–కాంగ్రెస్ నాయకత్వంలోని కూటమికి... బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి పోరు జరిగింది. దాంతో కౌంటింగ్ పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## నాడు ప్రజాపాలన దరఖాస్తులు.. నేడు కుటుంబ సర్వేపత్రాలు రోడ్డెక్కాయి

కుటుంబ సర్వే దరఖాస్తులు నడిరోడ్డుపై పడటాన్ని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తప్పుబట్టారు. నాడు ప్రజాపాలన దరఖాస్తులు రోడ్డెక్కితే..నేడు ఇంటింటి కుటుంబ సర్వే పత్రాలు మళ్లీ రోడ్డెక్కాయని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.ప్రజల వివరాల సేకరణ పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది మరో నిదర్శనమని వ్యాఖ్యానించారు. రోడ్లపై తెలంగాణ ప్రజల బతుకు వివరాలు బట్టబయలు చేయడమేనా సర్వే లక్ష్యమని ప్రశ్నించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో వచ్చిన వివరాల భద్రత డొల్ల అని స్పష్టమవుతోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సైబర్ మోసగాళ్ల చేతికి ఈ వివరాలు చిక్కితే ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రజల గోప్యత హక్కుకు భంగం కలిగించేలా ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్యపు వైఖరిని ఖండించారు. ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించాలని, ప్రజల వివరాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## భారత్ ఆగ్రహంతో దిగొచ్చిన కెనడా.. దినపత్రిక కథనాలు ఊహాజనితమని కొట్టిపడేసిన ట్రూడో ప్రభుత్వం

భారత ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా కనుసన్నల్లోనే నిజ్జర్ హత్య జరిగిందంటూ జాతీయ భద్రతాధికారిని ఉటంకిస్తూ కెనాడా దినపత్రిక ఒకటి కథనం రాసుకొచ్చింది. మోదీ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌కు నిజ్జర్ హత్య ప్రణాళిక గురించిన సమాచారం ఉందని పేర్కొంది. ఈ కథనాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది.తాజాగా ఇదే విషయమై కెనడా ప్రభుత్వం స్పందించింది. వార్తా కథనాన్ని సమర్థించేలా ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నేరుగా ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రజల భద్రతకు ముప్పు పొంచి ఉన్న వేళ అక్టోబర్ 14న రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు (ఆర్‌సీఎంపీ), అధికారులు కెనడాలో అసాధారణ చర్య తీసుకున్నారని, భారత ఏజెంట్లు కెనడాలో పాల్పడుతున్న నేర కార్యకలాపాలపై బహిరంగ ఆరోపణలు చేశారని పేర్కొంది. అయితే, ఈ కార్యకలాపాలకు సంబంధించి భారత ప్రధాని మోదీ, మంత్రి జైశంకర్ కానీ, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్‌కు కానీ సంబంధం ఉన్నట్టు కెనడా ఎప్పుడూ చెప్పలేదని వివరణ ఇచ్చింది. దీనికి విరుద్ధంగా ఎలాంటి కథనాలు ప్రచురితమైనా అవన్నీ ఊహా జనితమేనని స్పష్టం చేసింది.గతేడాది జరిగిన నిజ్జర్ హత్యలో భారత ప్రధాని మోదీ హస్తం ఉందంటూ కెనడా దినపత్రిక 'లుడిక్రౌస్' ప్రచురించిన కథనంపై భారత ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో దిగొచ్చిన కెనడా ఈ ప్రకటన చేసింది.

## రైతులకు అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన మార్కెట్ నిర్మించడమే ప్రధాన లక్ష్యం.

### - పి,ఉదయ్ కుమార్ ఐఏఎస్ వెల్లడి.

### (రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు).







**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 22 :** శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గం, సంబంధిత అధికారులతో కలిసి కొహెడలో చేపట్టబోయే మార్కెట్ స్థలాన్ని సందర్శించి న రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు పి,ఉదయ్ కుమార్ ఐఏఎస్.ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ మండలం రెవెన్యూ పరిధిలోని కొహెడ ప్రాంతంలో త్వరలో చేపట్టబోయే నూతన మార్కెట్ స్థలాన్ని పరిశిలించడానికి విచ్చేసిన పి,ఉదయకుమార్ ఐఏఎస్‌కు గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాలకవర్గం ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా నూతన మార్కెట్ నిర్మాణ డిపిఆర్ ను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఫేజ్-1 క్రింద చేపట్టే నిర్మాణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు పాలకవర్గ సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని, మాట్లాడుతూ....కొహెడ లో మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని, అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మాణం చేపడతామని అన్నారు.రైతులకు ఉపయోగపడేవిధంగా అన్ని రకాల సదుపాయాలతో నిర్మాణం ఉంటుందని అన్నారు.దక్షిణ భారతదేశంలో అతిపెద్ద మార్కెట్ హబ్ గా ఉండేవిధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అదేవిధంగా సమీకృత మార్కెట్ కూడ నిర్మిస్తామని, సమీకృత మార్కెట్ నిర్మాణం ద్వార మంచి ఎగుమతులు దిగుమతులు జరుగుతాయని అన్నారు.త్వరలో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ఉంటుందని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి,అంజయ్య,మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి,గణేష్ నాయక్ , బండి మధుసూదన్ రావు, నవరాజ్,గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం పట్నం తో పాటు అధికారులు రాష్ట్ర మార్కెటింగ్ అదనపు సంచాలకులు ప్రాంతీయ సంచాలకులు ఈ.మల్లేశం.జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్ , ఎస్ ఈ లక్ష్మణ్ గౌడ్ DE రవీందర్. మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్,శ్రీనివాస్,మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలుక నరసింహ్మా రెడ్డి,హర్ష,విజయ్,మురళి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**యాదవుల ఐక్యత వర్ధిల్లాలి**
**నీతికి నిజాయితీకి మారుపేరు యాదవులు**
**యాదవులు రాజకీయాల్లో రాణించాలి**

### మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో గొల్ల కుర్మ సంఘ భవనానికి స్థలం కేటాయించి భవన ఏర్పాటుకు సహకరిస్తా

### సదర్ ఉత్సవంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి









**చండూర్ నవంబర్ 22 (శాసనసభ న్యూస్) :** మునుగోడు పట్టణంలోని జెడ్ .పి.హెచ్.ఎస్. ఆవరణలో మునుగోడు మండల గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవం లో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.సదర్ ఉత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన గొల్ల కురుమ సంఘం నాయకులు.జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి యాదవ సోదరులతో కలిసి దున్నపోతు ను ఆడించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదవ సోదరులు నీతికి నిజాయితీకి మారుపేరని కొనియాడారు.బడుగు బలహీన వర్గాలలో యాదవులు ఆర్థికంగా రాజకీయం గా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో గొల్ల కురుమ సంఘ భవనం కోసం కలెక్టర్ తో మాట్లాడి స్థలం కేటాయింపు జరిగేలా చూస్తానని,భవన నిర్మాణానికి తన వంతుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.

## కులగణనలో వివరాలు నమోదు చేయించుకున్న కవిత

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కులగణనలో తన వివరాలను నమోదు చేయించుకున్నారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని కవిత ఇంటికి కులగణన అధికారులు వచ్చారు. కవిత అధికారులకు సహకరించి వివరాలను నమోదు చేయించుకున్నారు.కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు తెలంగాణ జాగృతి నివేదిక కుల సర్వే, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంపుపై అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక అందించాలని తెలంగాణ జాగృతి నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి అధ్యక్షురాలు కవిత డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావుకు నివేదికను అందించనున్నారు. శుక్రవారం కవిత నివాసంలో తెలంగాణ జాగృతి నాయకులు, ముఖ్య కార్యకర్తలు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కులగణన, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపుపై కొన్ని నెలల క్రితం జాగృతి అధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించింది. ఆ సమావేశాల్లో తెలంగాణ జాగృతి నాయకులు, బీసీ సంఘాల నేతలు, మేధావులు, జర్నలిస్టులు, ఇతర ప్రముఖులు పాల్గొని అభిప్రాయాలను తెలియజేశారు. వాటిని క్రోడీకరించి తెలంగాణ జాగృతి నివేదికను రూపొందించింది. జిల్లాల వారీగా పూర్తి వివరాలు, బీసీల లెక్కలతో తెలంగాణ జాగృతి సమగ్ర నివేదికను రూపొందించింది. ఈ నివేదికను కమిషన్‌కు అందించాలని తెలంగాణ జాగృతి నిర్ణయించింది.

## రాహుల్ గాంధీ, ఖర్గేకు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు

లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు మహారాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే రూ.100 కోట్లకు పరువు నష్టం నోటీసులు పంపించారు. తన క్లయింట్‌పై వారు తప్పుడు ఆరోపణలు చేశారంటూ వినోద్ తరపు న్యాయవాది ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులు అందిన 24 గంటల్లో కాంగ్రెస్ నేతలు తన క్లయింట్‌కు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు ఆంగ్ల, మూడు ప్రాంతీయ భాషా పత్రికల్లో మొదటి పేజీలో బహిరంగ క్షమాపణ కోరుతూ ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే వారిపై క్రిమినల్ చర్యలు చేపడతామని హెచ్చరించారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని గంటల ముందు అధికార, విపక్షాల మధ్య హైడ్రామా నడిచింది. పాల్‌ఘర్ జిల్లాలోని విరార్ ప్రాంతంలో ఉన్న ఓ హోటల్లో బీజేపీ నేతలు డబ్బులు పంచుతున్నారని బహుజన్ వికాస్ అఘాడి పార్టీ ఆరోపించింది. బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని వినోద్ తావ్డే, ఇతర బీజేపీ నేతలు డబ్బులు పంచుతున్నట్లు ఆరోపించింది. ఇందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. ఎన్నికలను ప్రభావితం చేయడానికి బీజేపీ డబ్బులు పంచుతోందని ఆరోపించింది. ఈ ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలకు వినోద్ తావ్డే పరువు నష్టం నోటీసులు ఇచ్చారు.

## తెలంగాణలో రూ.5,260 కోట్ల పెట్టుబడులు.. ప్రభుత్వంతో ఫార్మా కంపెనీల ఎంవోయూ

ఎంఎస్ఎన్ లేబొరేటరీ ఉత్పత్తి, ఆర్అండ్‌డీ కేంద్రం ఏర్పాటు చేయనుంది.లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా సంస్థలు ఫార్ములేషన్ యూనిట్లు నెలకొల్పనున్నాయి. గ్లాండ్ ఫార్మా ఆర్అండ్‌డీ కేంద్రంతో పాటు.. ఇంజెక్టబుల్, డ్రగ్స్ సబ్ స్టాన్స్ ఉత్పత్తి యూనిట్లను స్థాపించనుంది. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్‌ను, హెటిరో ల్యాబ్స్ ఫినిష్డ్ డోస్, ఇంజెక్టబుల్ తయారీ పరిశ్రమను నెలకొల్పనుంది. వీటి ద్వారా సుమారు 12,490 మందికి ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వం వెల్లడించింది.

## ప్రీ లాంచింగ్ పేరుతో భారీ మోసం - 600 మంది నుంచి రూ. 150 కోట్లు వసూలు !

ప్రీ లాంచింగ్ పేరుతో భారీ మోసానికి పాల్పడిన స్థిరాస్తి సంస్థ – 600 మంది బాధితుల నుంచి దాదాపు 150 కోట్లు వసూలు బై బ్యాక్ ఇన్వెస్ట్‌మెంట్ పేరిట దాదాపు కోటి రూపాయల మేర మోసానికి పాల్పడిన సువర్ణ భూమి ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఘటన మరవకముందే నగరంలోని ప్రీ లాంచింగ్ పేరుతో మరో స్థిరాస్తి సంస్థ భారీ మోసానికి పాల్పడింది. సుమారు 600 మంది నుంచి దాదాపు 150 కోట్ల రూపాయలు వసూలు చేసి మోసం చేశారని, తమకు న్యాయం చేయాలని బాధితులు బషీర్‌బాగ్ సీసీఎస్ ముందు ఆందోళనకు దిగారు. నారాయణ్ ఖేడ్, ఘట్‌కేసర్, పటాన్ చెరు, కర్తనూర్ ప్రాంతాలలో ఇళ్ల నిర్మాణంతో పాటు వ్యవసాయం పేరిట ఆర్జే వెంచర్స్ ప్రముఖులతో ప్రకటనలు చేసి డబ్బులు వసూలు చేశారని బాధితులు వాపోయారు.ఒక్కొక్కరి నుంచి 20 లక్షల నుంచి 50 లక్షల వరకు వసూలు చేశారని తెలిపారు. నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్జే వెంచర్స్ ఎండీ భాస్కర్ గుప్తాతో పాటు, డైరెక్టర్ సుధారాణిని అరెస్ట్ చేసి తాము ఇచ్చిన నగదును ఇప్పించాలని కోరారు. తాము ఎన్నిసార్లు అడిగినా వెంచర్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని బాధితులు వాపోయారు. కొంతమందికి చెక్కులు ఇచ్చారని, కానీ అవి కూడా బౌన్స్ అయ్యాయని తెలిపారు.“2022లోనే ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామని అన్నారు. ఒకవేళ ఇవ్వకపోతే నిర్మాణం ఉన్న ఏరియా ఆధారంగా ప్రతినెల ఆరు నుంచి 8 వేల రెంట్ ఇస్తామని చెప్పారు. అగ్రిమెంట్లు సైతం చేశారు. నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని నిర్వాహకులను ప్రశ్నించాం. ఎక్కడా నిర్మాణం చేపట్టలేదు. మేం కట్టిన డబ్బులు వడ్డీతో ఇవ్వాలని గత సంవత్సరం నుంచి నిర్వాహకులను అడుగుతున్నా జవాబు దాటుతూ కాలం గడిపేస్తున్నారు.

## అదానీని తక్షణమే అరెస్టు చేయాలి: పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బట్టబయలు చేశారని, వెంటనే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు.శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అదానీపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఏర్పాటు చేయాలని కోరారు.”అదానీ దాదాపు రూ.2వేల కోట్ల మేర లంచాలు పంచారు. ఆయన అవినీతిపై రాహుల్‌గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదు. అర్హత లేకపోయినా అదానీకి రూ.వేల కోట్ల రుణాలు ఇచ్చారు. ప్రధాని మోదీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు చేజిక్కించుకుని అవినీతి సామ్రాజ్యం స్థాపించారు. 2014 తర్వాత అదానీ సంపద ఎలా పెరిగిందో చూశాం. రూ.100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పి సీఎంలను జైళ్లో వేశారు. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీపై చర్యలేవి?” అని మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు.

శాసనసభ

శనివారం 23 నవంబర్ - 2024

## అమెరికాలో గేమ్ ఛేంజర్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్.. ఎప్పుడంటే ?




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'.ఓ వైపు అభిమానులు, మరోవైపు సినీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్లై దిల్ రాజు, శిరీష్ అన్కాంప్రమైజ్డా నిర్మిస్తున్నారు. తాజాగా 'గేమ్ చేంజర్' మరో సెన్సేషన్ క్రియేట్ చేయటానికి సిద్ధమైంది. ఇండియన్ సినీ హిస్టరీలో ఇప్పటి వరకు మరే సినిమా చేయని అద్భుతాన్ని ఆవిష్కరించనుంది. డిసెంబర్ 21న అమెరికాలో 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ అత్యంత భారీగా జరగనుంది. కర్టిస్ కల్వెల్ సెంటర్, 4999 నామన్ ఫారెస్ట్, గార్లాండ్ టి.ఎక్స్ 75040 ఈ ముందస్తువేడుకి వేదిక కానుండటం విశేషం. చిత్ర యూనిట్తో పాటు ప్రముఖులందరూ ఈ వేడుకకి హాజరుకాబోతున్నారు.

## అల్లు అర్జున్ పుష్ప 2 మళ్లీ వాయిదా.. వీడియోతో అసలు విషయం చెప్పేసిన మేకర్స్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటిస్తోన్న చిత్రం పుష్ప 2 ది రూల్. మూడేళ్ల క్రితం రిలీజై బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టిన పుష్ప ది రైజ్ కు ఇది సీక్వెల్.సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇండియాస్ నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్లు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ను నిర్మించారు. ఇప్పటికే పలు సార్లు వాయిదా పడిన పుష్ప 2 ఎట్టకేలకు డిసెంబర్ 05న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. దీంతో ప్రమోషన్ కార్యక్రమాలను కూడా ముమ్మరం చేశారు మేకర్స్. ఇటీవలే బిహార్ వేదికగా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ గ్రాండ్ గా నిర్వహించారు. ఈ ఈవెంట్ తో పాటు ట్రైలర్తో పుష్ప 2 పై క్రేజ్ మరింత పెరిగింది. అయితే ఎప్పట్లాగానే ఈ పాన్ ఇండియా రిలీజ్ పై ఏదో ఒక ప్రచారం వినిపిస్తూనే ఉంది. అలా తాజాగా పుష్ప 2 మళ్లీ వాయిదా పడింది అంటూ సోషల్ మీడియాలో వస్తున్నాయి. దీంతో అల్లు అర్జున్ ఫ్యాన్స్ నిరాశకు గురవుతున్నారు. అయితే ఈ తప్పుడు ప్రచారంపై పుష్ప టీమ్ స్పందించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేశారు.పుష్ప మూవీలో అల్లు అర్జున్ మేనరిజం వీడియోను షేర్ చేసి.. 'డిసెంబర్ 5.. అస్సలు తగ్గేదేలే' అనే క్యాప్షన్ ఇచ్చారు. తద్వారా అనుకున్న తేదీకే అల్లు అర్జున్ మూవీ రానున్నట్లు పక్కా క్లారిటీ ఇచ్చేసింది. అంతకు ముందే డిసెంబర్ 04న %ఖూూ% ప్రీమియర్స్ పడతాయని మేకర్స్ తెలిపారు. కాగా 'పుష్ప' మొదటి భాగం తర్వాత చాలా గ్యాప్ తర్వాత సుకుమార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా 'పుష్ప 2'తో రాబోతున్నాడు. రష్మిక మందన్న, ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అలాగే డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల స్పెషల్ సాంగ్ లో మెరవనుంది. ఈ స్పెషల్ సాంగ్ ఆదివారం (నవంబర్ 24)న విడుదల చేయనున్నట్లు ఇది వరకే మేకర్స్ ప్రకటించారు.

## చైనా మాస్టర్స్.. సెమీ ఫైనల్లో అడుగుపెట్టిన సాత్విక్-చిరాగ్ జోడీ



చైనా మాస్టర్స్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నీలో భారత డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్,చిరాగ్ శెట్టి అదరగొడుతున్నారు.ఈ ద్వయం శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో 21-16, 21-19తో కిమ్ ఆస్ట్రప్, అండర్స్ స్కారప్ రాస్ముస్సేన్ (డెన్మార్క్) జంటపై విజయం సాధించింది. వరల్డ్ నంబర్ 2 అయిన డెన్మార్క్ జోడీని భారత జంట 47 నిమిషాల్లోనే చిత్తు చేసింది. మొదటి గేమ్లో విరామ సమయానికి 11-8తో నిలిచిన సాత్విక్- చిరాగ్ జోడీ.. ఆధిక్యాన్ని 16-10కి పెంచుకుంది.తర్వాత కూడా అదే జోరు కొనసాగించి గేమ్ని చేజిక్కించుకుంది. రెండో గేమ్ మాత్రం హోరాహోరీగా సాగింది. ఒక దశలో స్కోరు 8-8తో ఉండగా.. విరామ సమయానిక భారత జోడీ 11-10 ఆధిక్యాన్ని సాధించింది. తర్వాత కూడా ప్రత్యర్థి జంట నుంచి ప్రతిఘటన ఎదురైనా భారత ద్వయం చివర వరకు పట్టు సడలించకుండా గేమ్ను సొంతం చేసుకుని మ్యాచ్ను ముగించింది.

## కేఎల్ రాహుల్ ఔట్ వివాదం.. 'చెత్త అంపైరింగ్' అంటూ మాజీల విమర్శలు



ఆస్ట్రేలియాతో పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో టీమ్ఇండియా ఆధిపత్యం చలాయించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ 150 పరుగులకే ఆలౌటైంది.బంతితో మాత్రం టీమ్ఇండియా అదరగొట్టింది. బుమ్రా (4/17), సిరాజ్ (2/17) ఆసీస్ను దెబ్బకొట్టారు. హర్షిత్ రాణా ఒక వికెట్ పడగొట్టాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 7 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. అలెక్స్ కెరీ (19), మిచెల్ స్టార్క్ (6) క్రీజులో ఉన్నారు. ఈ మ్యాచ్లో భారత ఓపెనర్ కేఎల్ రాహుల్ (26బీ 74 బంతుల్లో) ఔట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా మారింది. ఓ పొరపాటు నిర్ణయంతో భారత్ అతడి వికెట్ను నష్టపోవాల్సి వచ్చింది. ఇన్నింగ్స్ 23వ ఓవర్లో రెండో బంతిని మిచెల్ స్టార్క్ సంధించాడు. ఆఫ్సైడ్ వచ్చిన బంతిని ఆడేందుకు రాహుల్ ప్రయత్నించాడు. ఆసీస్ ఆటగాళ్లు క్యాచ్ ఔట్ కోసం అప్పీలు చేశారు. ఫీల్డ్ అంపైర్ మాత్రం బంతిని బ్యాట్ తాకలేదనే అభిప్రాయంతో ఔట్ ఇవ్వలేదు. వెంటనే ఆస్ట్రేలియా డీఆర్ఎస్ తీసుకుంది.సమీక్షలో బ్యాట్ను తాకినట్లు స్పష్టత లేదు. అదే సమయంలో ప్యాడ్ను బ్యాట్ తాకడంతో స్పైక్స్ వచ్చాయి. అవి రెండూ ఒకేసారి వచ్చాయా? లేదా? అనేది చెప్పలేని పరిస్థితి. సమీక్షలో థర్డ్ అంపైర్ కోరిన యాంగిల్స్లో ఫుటేజీ ఇవ్వలేదు. దీంతో కొన్ని యాంగిల్స్లో మాత్రమే పరిశీలించి కేఎల్ ఔట్ అయినట్లు థర్డ్ అంపైర్ ప్రకటించాడు. ఇప్పుడిదే పెద్ద వివాదాస్పదంగా మారింది. థర్డ్ అంపైర్ పూర్తిగా చెక్ చేయకుండానే నిర్ణయాన్ని వెలువరించడం సరైంది కాదంటూ అభిమానులతో పాటు భారత మాజీలు విమర్శిస్తున్నారు.'ఆ సమయంలో ఫ్రంట్ ఆన్ యాంగిల్ అందుబాటులో లేదు? ఆన్ ఫీల్డ్ అంపైర్ నిర్ణయం నాటౌట్. ఈ నిర్ణయాన్ని సరైనది కాదనడానికి కచ్చితమైన ఆధారాలు ఉన్నాయా? బ్యాట్ ప్యాడ్ను తాకినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అప్పుడు అల్ట్రా-ఎడ్జ్లో రెండు స్పైక్స్ ఎందుకు ఉండకూడదు?థర్డ్ తెలివి తక్కువ నిర్ణయం తీసుకున్నాడు' అని భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా ఎక్స్ (ట్విటర్) వేదికగా విమర్శించాడు. 'నేను ఇప్పటికీ దీన్ని గుర్తించడానికి ప్రయత్నిస్తున్నాను. టెస్ట్ మ్యాచ్ ప్రారంభమైనప్పుడు మన వద్ద మిలియన్ కెమెరాలు ఉన్నాయి. కేఎల్ రాహుల్ ఔటా? కాదా అని తెలుసుకునేందుకు కెమెరాలు అందుబాటులో ఉండవు. ఇది ఆశ్చర్యకరంగా ఉంది' అని టీమ్ఇండియా మాజీ స్పిన్నర్ మురళీ కార్తిక్ పోస్టు పెట్టాడు.'థర్డ్ అంపైర్ అడిగిన యాంగిల్ను వారు ఇవ్వలేదు. అతనికి స్పష్టంగా తెలియకపోతే మరొక యాంగిల్ను అడగాల్సింది. కచ్చితంగా తెలియనప్పుడు ఆన్ ఫీల్డ్ అంపైర్ ఇచ్చిన నాటౌట్ తప్పని ఎలా నిర్ణయిస్తాడు. సాంకేతికతను సరిగ్గా వినియోగించుకోవడం లేదు. సరైన ప్రోటోకాల్ అనుసరించట్లేదు. కేఎల్ రాహుల్ బలంగా పోరాడాడు' అని మాజీ ఓపెనర్ వసీం జాఫర్ ఎక్స్లో పేర్కొన్నాడు.



## నేనూ బాధితురాలినే.. కాస్టింగ్ కౌచ్ పై కుష్బూ సంచలన వ్యాఖ్యలు..



స్త్రీ గొప్పతనం అనేది అంతటా ఒక అనువర్తనం, అనుభవం, మానవత్వం యొక్క ప్రతీక. స్త్రీలు తమ జీవన కాలంలో ఎన్నో పోరాటాలను ఎదుర్కొంటూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరమైన ప్రతికూలతలను దాటుకొని అగ్రతలపై ఎదుగుతూ వస్తున్నారు.వారివి నిజంగా అద్భుతమైన జీవన కథలు. వీరి గొప్పతనం వివిధ రంగాలలో ప్రతిబింబిస్తుంటుంది.. అయితే.. ప్రస్తుత ప్రపంచంలో ఈదేశం.. ఆ దేశం అని ఏమీ లేదు.. ఎక్కడైనా.. ఆడవారు బయట కనిపిస్తే వంకర బుద్ధితో చూసేవారే ఎక్కువ.. ఈ లైంగిక వేధింపులు ప్రతి రంగంలో జరిగేవి. అయితే సినిమా పరిశ్రమలో స్త్రీలు ఎదుర్కొనే అవమానాలు మరింత ఎక్కువనే చెప్పాలి. కొందరు అవకాశం ఇచ్చేందుకు, మరికొందరు డబ్బు వాగ్దానాలు చేసి, కొందరు హీరోయిన్లతో కమిట్మెంట్లు అడుగుతారు. ఈ రకమైన వేధింపులు ఎన్నో కాలాలుగా ఇండస్ట్రీలో ఉన్నా, గత తరం హీరోయిన్లు ఈ అంశాలను బయట పెట్టడానికి తడబడ్డారు.కానీ నేటి తరం హీరోయిన్లు ఎవరూ భయపడడం లేదు. ఎవరైనా తమతో తప్పుగా ప్రవర్తిస్తే, వారు సోషల్ మీడియా వేదికగా తమ గొప్ప పద్ధతిలో స్పందిస్తున్నారు. ఈ తరహా సంఘటనలు జరగడమే కాకుండా, గత తరం హీరోయిన్లు కూడా తమ అనుభవాలను పంచుకుంటున్నారు. సీనియర్ నటి కుష్బూ తనతో జరిగిన ఓ చేదు అనుభవాన్ని పంచుకుంది.ప్రస్తుతం గోవాలో 2024 ఇఫీ (భారతదేశపు అంతర్జాతీయ చిత్రోత్సవం) వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా కుష్బూ లైంగిక వేధింపులు, క్యాస్టింగ్ కౌచ్ అంశాల గురించి మాట్లాడింది. ఆమె చెప్పినట్టుగా, క్యాస్టింగ్ కౌచ్ అనేది కేవలం సినిమా పరిశ్రమలోనే కాదు, అన్ని రంగాల్లో జరుగుతుంది. ఆమె అనుభవం గురించి చెపుతూ, ఒక సినిమాకు షూటింగ్ లో పాల్గొనగా ఒక హీరో అనుచితంగా తనకు ఏమైనా ఛాన్స్ ఉందా అంటూ కమిట్మెంట్ అడిగినట్లు చెప్పింది.అయితే కుష్బూ దీని గురించి సమాధానంగా.. తన చెప్పు సైజు 41 అని చెప్పి, చెంప ఇక్కడే పగలగొట్టనా.. లేక సెట్లో అందరి ముందు పగలగొట్టనా అని వార్నింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఘటన తర్వాత అతను అక్కడి నుంచి వెళ్లిపోయాడని తెలిపింది. ప్రస్తుతం కుష్బూ మాట్లాడిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు 'కుష్బూ' మాదిరిగల ఫైర్ బ్రాండ్ ను కమిట్మెంట్ అడిగిన హీరో ఎవరన్న విషయంపై ఆసక్తి చూపుతున్నారు. ఏదేమైనా, స్త్రీలు కష్ట సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం ఎంతో ముఖ్యం.



## 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్..

మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా..మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రబృందం తాజాగా మోహన్ బాబు ఫస్ట్లుక్ను విడుదల చేసింది. ఈ సినిమాలో మోహన్ బాబు మహదేవ్ శాస్త్రి అనే పవర్ఫుల్ రోల్లో కనిపించబోతున్నట్లు తెలిపింది.











## గ్రీన్ శారీ లో నభా నటేష్

నభా నటేష్ తన లోపరహితమైన ఫ్యాషన్ సెన్స్ను ప్రదర్శిస్తూ, క్లిష్టమైన ఎంబ్రాయిడరీతో అలంకరించబడిన వైబ్రెంట్ లైమ్ గ్రీన్ చీరలో స్టన్ చేసింది. చీర యొక్క అద్భుతమైన రంగు మరియు అలంకారాలు ఆమె దయను హైలైట్ చేస్తాయి, ఇది పండుగ సందర్భాలలో అసాధారణమైన ఎంపిక.అటువంటి ధైర్యమైన మరియు స్పష్టమైన డిజైన్లను విశ్వాసంతో మోసుకెళ్లగల ఆమె సామర్థ్యం ఆమె సున్నితమైన శైలిని మరియు సాంప్రదాయక వివరాలకు శ్రద్ధను ప్రతిబింబిస్తుంది.నభా తన చీరను స్టేట్మెంట్ చెవిపోగులతో యాక్సెసరైజ్ చేస్తుంది, ఆమె మొత్తం రూపానికి అధునాతనతను జోడించింది. మెరిసే, క్లిష్టమైన చెవిపోగులు చీర యొక్క శక్తివంతమైన రంగులను, చక్కదనం మరియు గ్లామర్ను సమతుల్యం చేస్తాయి. జాగ్రత్తగా ఎంచుకున్న ఈ ఉపకరణాలు స్టైలింగ్పై ఆమె దృష్టిని హైలైట్ చేస్తాయి, సరైన ఆభరణాలు ఏదైనా దుస్తులను గణనీయంగా మెరుగుపరుస్తాయని రుజువు చేస్తాయి, ప్రత్యేకించి ఇలాంటి సంప్రదాయ దుస్తులతో జత చేసినప్పుడు.చీరలో అందంగా అలంకరించబడిన పూల నమూనాలు మరియు రంగురంగుల వివరాలు ఉన్నాయి, ఇది సమిష్టికి ప్రత్యేకమైన స్పర్శను జోడిస్తుంది. ఎంబ్రాయిడరీ లైమ్ గ్రీన్ బేస్తో సంపూర్ణంగా మిళితమై, మెస్మరైజింగ్ విజువల్ అప్పీల్ని సృష్టించే శక్తివంతమైన షేడ్స్ను కలిగి ఉంటుంది. ఈ అద్భుతమైన హస్తకళ సాంప్రదాయ కళాత్మకతను ఆధునిక నైపుణ్యంతో మిళితం చేస్తుంది, అటువంటి సొగసైన జాతి వస్త్రధారణ ఎందుకు ఉందో చూపిస్తుంది.

## అదరగొట్టిన బుమ్రా, సిరాజ్.. ఆసీస్ ఏడు వికెట్లు డౌన్.. తొలి రోజు ముగిసిన ఆట

బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టు మొదటి రోజు టీమ్ఇండియాదే పైచేయి. బ్యాటింగ్లో భారత్ నిరాశపరిచినా బౌలింగ్లో అదరగొట్టింది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ 150 పరుగులకు ఆలౌటైంది. అరంగేట్ర ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (41) టాప్ స్కోరర్గా నిలిచాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియాకు భారత పేసర్లు ఆరంభం నుంచే వరుస షాక్లు ఇచ్చారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 7 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. అలెక్స్ కెరీ (19), మిచెల్ స్టార్క్ (6) క్రీజులో ఉన్నారు. నాథన్ మెక్స్వీనీ (10), ఉస్మాన్ ఖవాజా (8), స్టీవ్ స్మిత్ (0)లను బుమ్రా స్వల్ప వ్యవధిలో ఔట్ చేసి ఆసీస్ను గట్టిదెబ్బతీశాడు. బుమ్రా (4/17), సిరాజ్ (2/17), హర్షిత్ రాణా ఒక వికెట్ పడగొట్టారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్లో ఇంకా 83 పరుగుల వెనుకంజలో ఉంది.ఓపెనర్ మెక్స్వీనీని బుమ్రా వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. తొలుత అంపైర్ నాటౌట్ ఇవ్వగా.. భారత్ డీఆర్ఎస్ తీసుకుంది. సమీక్షలో అతను ఔటైనట్లు తేలింది. బుమ్రా కాసేపటికే వరుస బంతుల్లో ఉస్మాన్ ఖవాజా, స్టీవ్ స్మిత్ను పెవిలియన్కు పంపాడు. అద్భుతమైన బంతికి ఖవాజా స్లిప్లో కోహ్లికి దొరికిపోగా.. స్మిత్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అతను కనీసం సమీక్ష కూడా తీసుకోకుండానే పెవిలియన్కు వెళ్లిపోయాడు. డేంజరస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ (11)ను అరంగేట్ర ఆటగాడు హర్షిత్ రాణా క్లీన్బౌల్డ్ చేశాడు. తర్వాత సిరాజ్ కూడా ఊపందుకున్నాడు. అతడి బౌలింగ్లో మిచెల్ మార్ష్ (6) స్లిప్లో కేఎల్ రాహుల్కు చిక్కాడు. తొలుత అంపైర్లకు క్యాచ్పై అనుమానం ఉన్నప్పటికీ.. రివ్యూలో సరైందిగా తేలింది. క్రీజులో పాతుకుపోయిన మార్నస్ లబుషేన్ (2బీ 52 బంతుల్లో)ను సిరాజ్ ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. కొద్దిసేపటికే ఆసీస్ కెప్టెన్ కమిన్స్ (3).. బుమ్రా బౌలింగ్లో వికెట్ కీపర్ పంత్కు క్యాచ్ ఇచ్చాడు.భారత బ్యాటర్లలో నితీశ్ కాకుండా.. పంత్ (37), కేఎల్ రాహుల్ (26), ధ్రువ్ జురెల్ (11) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. యశస్వి జైస్వాల్, దేవదత్ పడిక్కల్ డకౌట్గా పెవిలియన్కు చేరారు. విరాట్ కోహ్లీ (5), సుందర్ (4), హర్షిత్ రాణా (7), బుమ్రా (8) విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లు జోష్ హేజిల్ వుడ్ (4/29), కమిన్స్ (2/14), మార్ష్ (2/12), స్టార్క్ (2/14) సత్తా చాటారు

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918